న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
హైదరాబాద్
రంగారెడ్డి-మేడ్చల్-వికారాబాద్
సోమవారం । 8 । సెప్టెంబర్ । 2025 పేజీలు: 4





సూర్యుడు పొడవక ముందే వెళతారు పనిలోకి... చంద్రుడు వచ్చిన కూడా అలుపుండదు నీ శ్రమకు.... అంటూ ప్రజలు కీర్తిస్తూ పారిశుధ్య కార్మికుల సేవలను స్మరించుకుంటున్నారు. నిద్దుర కాచి.. నాల్గింటికి లేచి.. వీధి వీధి శుభ్రపరిచే కార్మికుల గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. అందుకే సఫాయి కార్మికులకు సలాం... అన్నారు మాజీ సీఎం కేసీఆర్. ఎవరేమన్నా నిర్విఘ్నంగా జరిగిన నమజ్జనంలో పారిశుధ్య కార్మికులు సైతం కీలక భూమిక పోషించారు.

గ్రేటర్ హైదరాబాద్ బ్యూరో, న్యూస్-9:

# కార్మికులకు సలాం

## పారిశుధ్యంతో పరిరక్షణ



వినాయకసాగరం పరిసరాల్లో నిర్విఘ్న క్రతువులో 25 టన్నుల మేరకు చెత్తను జవహర్‌నగర్ డంపింగ్‌యార్డుకు తరలించగా... మరో రెండు రోజులు వారు శ్రమిస్తేనే భాగ్యనగరం శుభ్రం అవుతుందంటే అతిశయోక్తి కాదు. ఎక్కడ చూసినా వినాయక ఉత్సవాల చెత్తనే దర్శన మిస్తున్నది. వీధులు, రహదారులు అనే తేడా లేకుండా అంతటా చెత్తమయం అయిపోయింది. అధికారులు ఏసీల్లో కూర్చుని కింది స్థాయి కార్మికులకు ఆదేశాలు జారీ చేస్తుంటే.. పాపం కార్మికులు తమ ఆరోగ్యాన్ని సైతం ఫణంగా పెట్టి భాగ్యనగరాన్ని శుభ్రం చేస్తున్నారు. ఈ క్రమంలోనే రేణుక అనే కార్మికురాలు మృతిచెందడం అందరినీ కలచివేస్తున్నది. గడచిన 15 ఏండ్లుగా రేణుక ఔట్‌సోర్సింగ్ విధానంలో పారిశుధ్య కార్మికురాలుగా విధులు నిర్వహిస్తున్నది. అనూహ్యంగా ఆమె టస్కర్ వాహనం కింద పడిపోవడం.. ఆసుపత్రికి తరలించే క్రమంలోనే మృతి చెందడం చూస్తుంటే... పారిశుధ్య కార్మికుల బతుకులు ఎండమావిలా మారిపోయాయి అని చెప్పవచ్చు.

గణపతి బప్పా మోరియా నినాదాలతో మార్మోగిన వీధుల్లో... ప్రజల భక్తి భావా నికి తోడుగా... బల్దియా ప్రధాన భూమిక పోషించడంలో పారిశుధ్య కార్మికుల సేవ అనిర్వ చనీ యం. పారిశుధ్య కార్మికులు సేవాకంకణధారులుగా నిలిచారు. బాధ్యతను భక్తిగా, సేవను పూజగా మార్చిన ఘనత బల్దియా కార్మికులదే అని చెప్పవచ్చు. వేడుకల సందర్భంలో... అనంతరం పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ జీహెచ్ఎంసీ గ్రేటర్ వ్యాప్తంగా శానిటేషన్ డ్రైవ్ ప్రారంభించగా.. అందులో పారిశుధ్య కార్మికులది ప్రధాన భూమికగా భావించాల్సి ఉంటుంది. ఒక్క పారిశుధ్య విభాగం నుంచి సుమారు 15,000 మంది కార్మికులు రౌండ్ ద క్లాస్ పనిచేస్తే... దుర్గంధం నుంచి ప్రజలకు విముక్తి కలిగింది. ఊహకందని సేవలను అందిస్తున్న పారిశుధ్య కార్మికుల బాధలను ఎంఏయూడీ శాఖను కూడా పర్య వేక్షిస్తున్న సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి పరిగణలోకి తీసుకుంటే వారికి మరింత ప్రోత్సాహం అందించినట్లుగా భావించవచ్చు. సీఎం గుర్తింపే వారికి ప్రశంసలుగా చెప్పవచ్చు.

## ఓకార్మికురాలు మృతి



ప్రశాంతంగా జరుగుతున్న వినాయక నిమజ్జన కార్యక్రమంలో అపశృతి దొర్లింది. పారిశుధ్య కార్మికురాలు మృతిచెందింది. ప్రమాదవశాత్తు టస్కర్ వాహనం కిందపడి మృతి చెందిన పారిశుధ్య కార్మికురాలు మృతి చెందడం జరిగింది. బషీర్‌బాగ్ నుంచి లిబర్టీ వెళ్లే మార్గంలో విధులు నిర్వర్తిస్తూ రోడ్డును దాటుతున్న క్రమంలో రేణుకను టస్కర్ వాహనం ఢీ కొట్టింది. ఇది గమనించిన బల్దియా సిబ్బంది వెంటనే రేణుకను బల్దియా ప్రధాన కార్యాలయం ముందున్న ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా.. పరిశీలించిన వైద్యులు అప్పటికే ఆమె మృతి చెందినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న బల్దియా బాద్ ఆర్‌వీ కర్ణన్ హుటాహుటిన ఆసుపత్రికి చేరుకుని రేణుక పార్థివ దేహాన్ని పరిశీలించి నివాళ్లు అర్పించారు. రేణుక కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని మేయర్ జీ.విజయలక్ష్మి తెలిపారు.

2

# నిమజ్జనం నిర్విఘ్నం

- 3.3 లక్షలకు పైగా విగ్రహాల నిమజ్జనం
- హుస్సేన్‌సాగర్‌లో 25 వేల ప్రతిమలు
- 20 వేల టన్నుల వ్యర్థాల సేకరణ
- పారిశుధ్య పనులు కొనసాగింపు

### అన్ని శాఖల సమిష్టి కృషి .. 303.3 కిమీ మేరకు శోభాయాత్ర

**గ్రేటర్ హైదరాబాద్ బ్యూరో, న్యూస్-9:** పది రోజుల పాటు పూజలతో కొలిచి చివరకు గణనాతులకు భక్తులు వీడ్కోలు పలికారు. గ్రేటర్‌తో పాటు శివార్లలో ఏకంగా 3 లక్షలకు పైగా వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసి ఘనంగా పూజలు నిర్వహించి సంస్కృతి, సాంప్రదాయలతో పాటు ఐకమత్యాన్ని చాటారు. దేశంలోనే అత్యంత ప్రాధాన్యత సంతరించుకుని వినాయక సామూహిక నిమజ్జన శోభాయాత్ర ఏకంగా 303.3 మార్గంలో గణనాథులు ప్రయాణించి గంగమ్మ ఒడికి చేరారు. ఆపరేషన్ వినాయకగా పేరొందిన ఈ కార్యక్రమంలో బల్దియా, పోలీస్, విద్యుత్,

2



# ఫ్యూచర్ ప్లాన్




### గోదావరి ఫేజ్-2, 3 ప్రాజెక్ట్ తాగునీటి సరఫరా.. మూసీ ప్రక్షాళన

**గ్రేటర్ హైదరాబాద్ బ్యూరో, న్యూస్-9:** ఫ్యూచర్ సిటీని దృష్టిలో ఉంచుకుని ప్రజావసరాలకు అనుగుణంగా మంచినీటి సరఫరాకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేస్తున్న మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్‌లో భాగంగా నీటిని తరలించేందుకు గోదావరి ఫేజ్-2,3 లకు శ్రీకారం చుడుతోంది. 2023 అవసరాలు లక్ష్యంగా గోదావరి ఫేజ్-2, 3 ప్రాజెక్ట్ రూపకల్పనతో గ్రేటర్‌కు 20 టీఎంసీల అదనపు నీటిని ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జంట జలాశయాలకు తరలించడం.. మూసీ కోసం రూ.7,360 కోట్ల వ్యయంతో చేపడుతున్నారు.

2

# 48 గంటలు

## నీటి సరఫరాకు అంతరాయం



ఖైరతాబాద్, న్యూస్-9: మహానగరానికి తాగునీరు సరఫరా చేస్తున్న గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లయ్ పేజ్-1 పథకంలో భాగంగా ముర్మూర్, మల్లారం, కొండపాక పంపింగ్ స్టేషన్లలో 3000 మిమీ డయా ఎమ్ఎస్ పంపింగ్ వాల్వుల మార్పిడి పనులు జరుగుతున్నాయి.

2

# నిమజ్జనం నిర్విఘ్నం

ఆర్ అండ్ బీ, హెచ్ఎండీఏ, హైడ్రా, జలమండలి, రెవెన్యూ, దేవాదాయ... తదితర శాఖలతో పాటు భాగ్యనగర గణేష్ ఉత్సవ సమితి, వినాయక మండప నిర్వాహకులు, స్వచ్ఛంద సంస్థల సంయుక్త సహకారంతో శోభాయాత్ర నిర్విఘ్నంగా ముగిసింది. శనివారం ఉదయం ప్రారంభమైన వినాయక నిమజ్జనం ఆదివారం సాయంత్రం వరకూ కొనసాగింది. లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు, సందర్శకులతో ప్రధాన రహదారులు చెత్తకుప్పలుగా మారాయి. ఈ క్రమంలోనే 15000 వేల మంది పారిశుధ్య కార్మికులతో ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తూ.. భక్తులకు పారిశుధ్య సమస్య లేకుండా చేశారు. ఇందులో భాగంగానే 20 వేల టన్నుల చెత్తను జవహర్‌నగర్ డంపింగ్‌యార్డులకు తరలించారు. మరో రెండు రోజుల పాటు గ్రేటర్‌లో పారిశుధ్య పనులు చురుగ్గా చేపట్టి.. వినాయక నిమజ్జనం సందర్భంగా నెలకొన్న చెత్తను తొలగించేందుకు బల్దియా అధికారులు కసరత్తు చేస్తున్నారు.

# 48 గంటలు

### -నీటి సరఫరాకు అంతరాయం

ఖైరతాబాద్, న్యూస్-9: మహానగరానికి తాగునీరు సరఫరా చేస్తున్న గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లయ్ పేజ్-1 పథకంలో భాగంగా ముర్మూర్, మల్లారం, కొండపాక పంపింగ్ స్టేషన్లలో 3000 మిమీ డయా ఎమ్ఎస్ పంపింగ్ వాల్వుల మార్పిడి పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే మంగళవారం ఉదయం 6 గంటల నుంచి గురువారం ఉదయం 6 గంటల వరకు పనులు జరుగుతాయి. కావున ఈ 48 గంటలు కింద రిజర్వాయర్ పరిధిలోని ప్రాంతాల్లో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడే ప్రాంతాలలో... ఎస్ఆర్‌నగర్, సనత్‌నగర్, బోరబండ, ఎస్పీఆర్ హిల్స్, ఎర్రగడ్డ, బంజారాహిల్స్, వెంకట్‌రావునగర్, ఎల్లారెడ్డిగూడ, సోమజిగూడ, ఫతేనగర్ సెక్షన్లు, జూబ్లీహిల్స్ కొంత భాగం, తాటిఖానా కొంత భాగం, లాలాపేట్ కొంత భాగం, తార్నాకా కొంత భాగం, కూకట్‌పల్లి, భాగ్యనగర్, వివేకానందనగర్, ఎల్లమ్మబండ, మూసాపేట్, భరత్‌నగర్, మోతీనగర్, గాయత్రీనగర్, బాబానగర్, కేపీహెచ్‌బీకాలనీ, బాలాజీనగర్, హస్మత్‌పేట్ సెక్షన్, చింతల్, సుచిత్ర, జీడిమెట్ల, షాపూర్‌నగర్, గాజులరామారం, సూరారం, ఆదర్శనగర్, భగత్‌సింగ్‌నగర్, జగద్గిరిగుట్ట, ఉషోదయ సెక్షన్, అల్వాల్, ఫాదర్ బాలయ్యనగర్, వెంకటాపురం, మాచ్చబోలారం, డిఫెన్స్ కాలనీ, వాజ్‌పాయినగర్, యాప్రాల్, చాణక్యపురి, గౌతంనగర్, సాయినాథపురం సెక్షన్, మౌలాలి రిజర్వాయర్, చర్లపల్లి, సాయిబాబానగర్, రాధికా సెక్షన్లు, కైలాసగిరి పాత, కొత్త రిజర్వాయర్ ప్రాంతాలు, హౌసింగ్ బోర్డు సెక్షన్, మల్లాపూర్ కొంత భాగం, కొండాపూర్, డోయెన్స్, మాధాపూర్ కొంత భాగం, గచ్చిబౌలి కొంత భాగం, నల్లగండ్ల కొంత భాగం హఫీజ్‌పేట్, మియాపూర్ సెక్షన్లు, పోచారం, కొంపల్లి, గుండ్ల పోచంపల్లి, తూముకుంట, జవహర్‌నగర్, దమ్మాయిగూడ, నాగారం సెక్షన్, అయ్యప్పకాలనీ రిజర్వాయర్ ప్రాంతాలు, నిజాంపేట్, బాచుపల్లి, ప్రగతినగర్, గండి మైసమ్మ, తెల్లాపూర్, బోల్లారం, బౌరాంపేట్ సెక్షన్లు, మెఈఎస్, త్రిశూల్ లైన్స్, గన్‌రాక్, హకీంపేట్ ఎయిర్‌ఫోర్స్, సికింద్రాబాద్ కాంటోన్మెంట్, ఏఐఐఎంఎస్‌బీనగర్, గ్రామీణ నీటి సరఫరాలో భాగంగా... అలేర్(భువనగిరి), ఘన్‌పూర్(మెడ్చల్/శామీర్‌పేట్) తదితరాలు ఉన్నాయి. ఈ క్రమంలోనే నీటి సరఫరాలో అంతరాయం కలిగే ప్రాంతాల వినియోగదారులు నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని జలమండలి అధికారులు సూచించారు.

# ఫ్యూచర్ ప్లాన్

### -గోదావరి ఫేజ్-2, 3 ప్రాజెక్ట్.. -తాగునీటి సరఫరా.. మూసీ ప్రక్షాళన

గ్రేటర్ హైదరాబాద్ బ్యూరో, న్యూస్-9: ఫ్యూచర్ సిటీని దృష్టిలో ఉంచుకుని ప్రజావసరాలకు అనుగుణంగా మంచినీటి సరఫరాకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేస్తున్న మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్‌లో భాగంగా నీటిని తరలించేందుకు గోదావరి ఫేజ్-2,3 లకు శ్రీకారం చుడుతోంది. 2023 అవసరాలు లక్ష్యంగా గోదావరి ఫేజ్-2, 3 ప్రాజెక్ట్ రూపకల్పనతో గ్రేటర్‌కు 20 టీఎంసీల అదనపు నీటిని ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జంట జలాశయాలకు తరలించడం.. మూసీ కోసం రూ.7,360 కోట్ల వ్యయంతో చేపడుతున్నారు.

2030వ సంవత్సరం వరకు నీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని 300 ఎంజీడీల అదనపు జలాలను సరఫరా చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. గోదావరి నది నుంచి మొత్తం 30 టీఎంసీల నీరు వాడుకునే వెసులుబాటు ఉండటంతో.. అదనపు జలాల కోసం గోదావరి ప్రాజెక్టు ఫేజ్-2, 3లను రూపకల్పన చేసింది. 2027 సంవత్సరం వరకు.. హైదరాబాద్ నగర తాగునీటి డిమాండ్ 835 ఎంజీడీలకు పెరుగుతుంది. 2047 నాటికి ఈ సంఖ్య 1,114 ఎంజీడీలుగా ఉండనుంది. అందులో భాగంగానే ఈ ప్రాజెక్టు పనులను ప్రారంభించనుంది. గోదావరి డ్రింకింగ్ వాటర్ సరఫరా పథకం ఫేజ్-1 కింద.. నగర ప్రజల నీటి అవసరాల కోసం ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి జలమండలి ఇప్పటికే 10 టీఎంసీల నీరు తరలిస్తోంది. తాజాగా పథకంలో రెండు దశల ద్వారా మల్లన్న సాగర్ రిజర్వాయర్ నుంచి మరో 20 టీఎంసీల నీరు వాడుకునే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాలను నింపేలా సరఫరా చేసే 20 టీఎంసీల్లో.. 17.5 టీఎంసీలు నగర ప్రజల తాగునీటి అవసరాలకు పోగా, మూసీ ప్రక్షాళనలో భాగంగా.. జంట జలాశయాలను పునరుజ్జీవనం చేసేందుకు మిగిలిన 2.5 టీఎంసీలను ఉపయోగించనున్నారు. ఈ ప్రాజెక్టు వల్ల రెండు లాభాలున్నాయి. ఒకటి హైదరాబాద్ ప్రజల దాహార్తి తీర్చడం, రెండోది.. మూసీ ప్రక్షాళన, జంట జలాశయాల పునరుజ్జీవం చెయ్యడం లక్ష్యంగా నిర్ణయించారు. ఇక పంప్ హౌజ్‌లు, సబ్ స్టేషన్లు, మల్లన్న సాగర్ నుంచి ఘన్‌పూర్ వరకు 3000 ఎంఎం డయా భారీ పైపు లైన్ నిర్మించనున్నారు. అంతే కాకుండా ఘన్‌పూర్, శామీర్‌పేట్ వద్ద 1,170 ఎంఎల్డీల సామర్థ్యంతో నీటి శుద్ధి కేంద్రాన్ని (డబ్ల్యూటీపీ) నిర్మించనున్నారు. ఘన్‌పూర్ నుంచి ముత్తంగి వరకు పంపింగ్ మెయిన్ నిర్మాణంతో పాటు.. ఇతర పనులు చేపట్టనున్నారు. రెండేళ్లలో ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లయ్ స్కీమ్ ఫేజ్-2, 3 ద్వారా 300 ఎంజీడీల నీరు సరఫరా చేస్తారు.

# నెల్లుట్ల రమాదేవికి కాళోజీ పురస్కారం.. రేవంత్ అభినందనలు

ఖైరతాబాద్, న్యూస్-9: ప్రజాకవి, పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు పేరిట తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ ద్వారా ప్రతి ఏటా పురస్కారాలు అందిస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా కాళోజీ పురస్కారానికి కవయిత్రి, కాలమిస్ట్ నెల్లుట్ల రమావేవిని ఎంపిక చేశారు. ఈ మేరకు అందెశ్రీ కమిటీ ఆమెను ఎంపిక చేసింది. ఈనెల 9న కాళోజీ జయంతి రోజున రమాదేవికి పురస్కారం ప్రదానం చేయనున్నారు. ఆమెకు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి జూపల్లి శుభాకాంక్షలు తెలిపారు.



రమాదేవి గురించి...

నెల్లుట్ల రమాదేవి ఉమ్మడి వరంగల్?జిల్లా స్టేషన్?ఘన్?పూర్‌లో జన్మించారు. ఆర్థికశాస్త్రంలో పోస్ట్‌గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. కాలక్రమంలో సాహిత్యంపై దృష్టి పెట్టారు. ఆంధ్రా బ్యాంక్, హన్మకొండ నక్కలగుట్ట బ్రాంచ్‌లో జోనల్ ఆఫీసర్ పనిచేశారు. ప్రవృత్తి కవయిత్రి, రచయిత్రి, కార్టూనిస్ట్. కథలు, కవితలు, వ్యాసాలు రాయడంతో పాటు కార్టున్లు గీయడం ఆమెకు హాబీ. మనసు మనసుకూ మధ్య %-% కథాసంపుటి, మనసు భాష %-% కవితా సంపుటి, రమణీయం %-% కార్టూన్ల సంపుటి ఈ మూడు సంపుటాలు డిసెంబర్ 2011న ఒకే వేదిక మీద అవిష్కరించారు. మనసు మనసుకూ మధ్య శీర్షికతో ఈమె మొదటి కథా సంకలనం వెలువడింది. ఇందులో మొత్తం 26 కథలున్నాయి. ఈ కథలన్నీ కూడా ఏదో ఒక పత్రికలో అచ్చుకాబడినవే. విభిన్న అంశాల నేపథ్యంతో రాయబడ్డ కథలు.

నెల్లుట్ల రమాదేవి కథల్లో చాలా వాటిల్లో స్త్రీయే కేంద్ర బిందువు. ఆమె చుట్టూనే కథ సాగుతుంది. ఇందులో పెళ్ళికాని అమ్మాయి నుండి జీవిత చరమాంకంలో ఉన్న స్త్రీ వరకు అన్ని దశల స్త్రీలు ఉంటారు. ఈమె కథలన్నీ మధ్య తరగతి కుటుంబ జీవనాన్ని, వారి అంతర్మధనాన్ని ప్రస్ఫుట పరుస్తాయి. అయితే రచయిత్రికి దిగువమధ్య తరగతి వారిపై కొంత సానుభూతి, ఆదరణ ఉన్నట్లు ఈమె కథలు చెపుతున్నాయి. ఈ కాలం నాటి అమ్మాయిలు జీవిత భాగస్వామిని ఎన్నుకునే విషయంలో స్వతంత్రంగా ఆలోచిస్తున్నారని, ఆ విషయాన్ని ధైర్యంగా బయట పెడుతున్నారని రచయిత్రి కొన్ని కథల్లో చూపించారు.

# చర్లపల్లి డ్రగ్స్ కేసు..

### కార్మికుడిగా సంస్థలో చేరిన ముంబయి పోలీసు



హైదరాబాద్: చర్లపల్లి డ్రగ్స్ కేసులో కీలక అంశాలు వెలుగు చూస్తున్నాయి. వాగ్దేవీ ల్యాబొరేటరీస్‌పై ఆకస్మిక దాడులు చేయగా.. డ్రగ్స్ తయారీ యూనిట్ బయటపడిన విషయం తెలిసిందే. ఈ సంస్థ యాజమాని గతంలోనూ పోలీసులకు పట్టుబడినట్లు దర్యాప్తులో తేలింది. తన పలుకుబడితో డ్రగ్స్ కేసులో అరెస్టు కాకుండా చూసుకున్నాడు. ముంబయిలో డ్రగ్స్ సరఫరా చేస్తోన్న బంగ్లాదేశీ మహిళను అరెస్టు చేసి.. కేసు దర్యాప్తు చేస్తుండగా ఈ ల్యాబొరేటరీలో డ్రగ్స్ తయారీ యూనిట్ విషయం బయటపడింది.
ఈ నేపథ్యంలో ముంబయి నార్కోటిక్ పోలీసులు వాగ్దేవీ ల్యాబొరేటరీస్‌పై నిఘాపెట్టారు. ముంబయి పోలీసుల్లో ఒకరు కార్మికుడిగా ల్యాబొరేటరీస్‌లో చేరారు. నెల రోజులపాటు ప్లాన్ చేసి వివరాలను పక్కాగా సేకరించారు. అనంతరం శనివారం పోలీసులు దాడి చేసి రూ.కోట్లు విలువ చేసే డ్రగ్స్, ఎండీ డ్రగ్స్ తయారీకి వినియోగించే 35,500 లీటర్ల ముడి సరుకును స్వాధీనం చేసుకున్నారు. 5.79కిలోల మెఫిడ్రోన్, 950 కిలోల పొడి పదార్థం, మిథైలెనెడియాక్సీ మెథాంఫెటమైన్‌ను స్వాధీనం చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# భారత్‌లో ముగిసిన సంపూర్ణ చంద్ర గ్రహణం

హైదరాబాద్, న్యూస్-9: : ప్రపంచవ్యాప్తంగా పలుదేశాల్లో కనిపించిన చంద్ర గ్రహణం ముగిసింది. గ్రహణం సమయంలో చంద్రుడు అరుణ వర్ణంలోకి మారాడు. ఆసియా, పశ్చిమ ఆస్ట్రేలియాల్లో సంపూర్ణ, ఐరోపా, ఆఫ్రికా, తూర్పు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలో పాక్షికంగా చంద్ర గ్రహణం కనిపించింది. రాత్రి 11.01 గంటల నుంచి అర్ధరాత్రి 12.23 గంటల మధ్య సంపూర్ణ గ్రహణం కనిపించింది. చంద్రుడు 82 నిమిషాలపాటు పూర్తిగా భూమి నీడన ఉన్నాడు. భారత్‌లో ఆదివారం రాత్రి 9.56 గంటలకు ప్రారంభమై.. అర్ధరాత్రి 1.26 గంటలకు ముగిసింది. 2.25 గంటలకు పూర్తి గ్రహణం వీడనుంది. చంద్రగ్రహణం నేపథ్యంలో తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని ఆలయాలను అర్చకులు మూసివేశారు. సంప్రోక్షణ అనంతరం సోమవారం ఉదయం ఆలయాలు తెరుచుకోనున్నాయి.



# జీవనదానం..

### ఆరుగురికి ప్రాణం పోసిన ఇద్దరు యువకులు





**ఖైరతాబాద్, సెప్టెంబర్ 7 :** మరణిస్తూ పలువు రికి అవయవ దానంతో జీవనదానం చేశారు ఆ యువకులు. జీవన్‌దాన్ నోడల్ అధికారి డాక్టర్ శ్రీభూషణ్ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. నెల్లూరు జిల్లా మాగుంట లేఅవుట్‌కు చెందిన మారెళ్ల అభిలాష్ (28) సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. గత నెల 30 ద్విచక్రవాహనంపై వెళ్తుండగా, డివైడర్‌ను ఢీకొట్టాడు. తీవ్రంగా గాయపడిన అతన్ని హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానేలో చేర్పించగా, చికిత్స అందిస్తున్న వైద్యులు ఈ నెల 6న బ్రేయిన్‌డెడ్‌కు గురైనట్లు నిర్ధారించారు. కుటుంబ సభ్యులను కలిసిన జీవన్‌దాన్ ప్రతినిధులు అవయవదానం విశిష్టను వివరించగా, అందుకు అంగీకరించారు. కాలేయం, రెండు మూత్రపిండాలను సేకరించి ఇతరులకు అందించి జీవనదానం చేశారు.

# పారిశుధ్య కార్మికురాలుకు అండగా జీహెచ్ఎంఈయూ

### రేణుక కుటుంబ సభ్యులకు రూ. 10వేలు అందజేత



**సిటీ బ్యూరో, న్యూస్-9:** జీహెచ్ఎంసీలో పనిచేసే పారిశుధ్య కార్మికురాలు రేణుక (50) ఆదివారం బషీరాబగ్ - లిబర్టీ మార్గంలో విధుల్లో ఉండగా రోడ్డు దాటే క్రమంలో ప్రమాదశాత్తు టస్కర్? వాహనం ఢీకొట్టడంతో చనిపోయింది. విషయం తెలుసుకున్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్(జీహెచ్ఎంఈయూ) అధ్యక్షుడు ఊదరి గోపాల్ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉస్మానియా హాస్పిటల్ కు వెళ్లి అంత్యక్రియల ఖర్చుల కోసం రూ. 10 వేలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోశామహాల్?ఏఎంవోహెచ్, జీహెచ్ఎంఈయూ సభ్యుడు బి.కన్నా , వర్కింగ్ ప్రెసిడెంట్ సంజీవ కుమార్, హనుమంతు పాల్గొన్నారు.

## రాధాకృష్ణమూర్తి పార్థివదేహానికి ఎమ్మెల్యే నివాళి

**కేపీహెచ్బీ కాలనీ, న్యూస్-9:** కేపీహెచ్బీ డివిజన్.. సాయి నగర్ కాలనీ మాజీ ప్రెసిడెంట్ మల్లంపాటి రాధాకృష్ణమూర్తి ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకుని స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# వాసవి కాలనీ గణేశుడి లడ్డూ ఏ రూ. 5. 22 లక్షలు

### దక్కించుకున్న రాజేంద్రప్రసాద్ కళ్యాణి దంపతులు



**ఆర్కే పురం, న్యూస్-9:** మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే పురం డివిజన్ పరిధిలోని వాసవి కాలనీ నివాసుల సంక్షేమ సంఘము అధ్యక్షుడు గౌరీశెట్టి చంద్రశేఖర్ గుప్తా ఆధ్వర్యంలో మహా గణపతి 38వ నవరాత్రి మహోత్స వాలలో భాగంగా పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. గణేష్ ని లడ్డూ వేలం పాటలో వాసవి కాలనీకి చెందిన రాజేంద్రప్రసాద్,కళ్యాణి దంపతులు రూ. 5,22,000 లకు లడ్డూను దక్కించుకున్నారు. ఈ సంద ర్భంగా నిమజ్జన కమిటీ చైర్మన్ చిలుక ఉపేందర్ రెడ్డి ఆ దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఎంతో ఘనంగా వైభవంగా నిర్వహించామని తెలిపారు. ఈ కార్య క్రమంలో వాసవి కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి అయిత అంజ య్య, అష్టలక్ష్మీ దేవాలయ అక్షయ ట్రస్ట్ సెక్రటరీ మాద్యం సుధాకర్ గుప్తా, బంధం దామోదర్ గుప్తా, ఉత్సవ కమిటీ కన్వీనర్ బచ్చు ప్రభాకర్, కో-కన్వీనర్ వెంపటి కృష్ణమోహన్, గౌరిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## టెట్ పై సుప్రీంకోర్టు తీర్పును సమీక్షించాలి

### టీఎస్ యూటీఎఫ్ డిమాండ్

**సిటీ బ్యూరో, న్యూస్-9:** ఐదేళ్ల పైబడి సర్వీసున్న ఇన్ సర్వీస్ టీచర్లందరూ రెండేళ్లలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష ఉత్తీర్ణులు కావాలని లేదంటే ఉద్యోగాన్ని వదులుకోవాలని ఆదేశిస్తూ సుప్రీంకోర్టు ఈ నెల 1 న ఇచ్చిన తీర్పును పునః సమీక్షించాలని టీఎస్ యూటీఎఫ్? డిమాండ్ చేసింది. సర్వీసులో ఉన్న సీనియర్ టీచర్ల ప్రయోజనాల రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్లు దాఖలు చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి, ప్రధాన కార్యదర్శి ఎ వెంకట్ కోరారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ఉపాధ్యాయ నియామకానికి ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఉత్తీర్ణత తప్పనిసరి చేస్తూ 2010 ఆగస్టు 23 న ఎన్ సీటీఈ నోటిఫికేషన్ విడుదల చేసింది. అప్పటికే నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ ఉత్తీర్ణత నుంచి మినహాయింపు ఇచ్చింది. ప్రస్తుతం పదోన్నతి పొందాలంటే టెట్ అవసరమా లేదా అనే వివాదంపై వివిధ కోర్టులో కేసులు నడుస్తున్నాయి.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సత్కారం

**కూకట్పల్లి, న్యూస్-9:** సమాజంలోని ప్రతి వ్యక్తిని తీర్చిదిద్దే వృత్తి ఉపా ధ్యాయ వృత్తే నని, అలాంటి ఉపాధ్యాయులను సత్కరించడం తమకు దక్కిన అపూర్వ గౌరవమని లయన్స్ క్లబ్ 320బి డిస్టిక్ గవర్నర్ లయన్ సెల్వ సాయిరాం రాజు అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్స వాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ సభ్యులుగా ఉన్న 25 మంది ఉపాధ్యా యులను లయన్స్ భవన్ లో జరిగిన కార్యక్రమంలో సత్కరించారు. ఈ సంద ర్భంగా వారికి మెమెంటోలను అందజేశారు.

అనంతరం ఆయన మాట్లా డుతూ ప్రస్తుత కాలం లో మారుతున్న తల్లిదండ్రుల ధోరణిలు ఆందో ళనకు గురిచేస్తున్నాయన్నారు. గతంలో విద్యార్థు లను అన్ని విధాలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైతే దండించేవారని తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకు న్నారు. కానీ నేడు పిల్లలను ఏమాత్రం దండించిన తల్లిదం డ్రులు ఉపాధ్యా యులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేయడం



ఆందోళన కలిగించే విషయం అన్నారు. విద్యార్థులనుస న్మార్గంలో నడి పించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్న విష యాన్ని అందరూ గుర్తిస్తే మంచిదని హితవు పలికారు. లయన్ దీపక్ బట్టాచార్య మాట్లాడుతూ గురువుల స్థానం ఎప్పుడు దేవుడి కంటే మొదటి స్థానం ఉంటుందని అభిప్రాయపడ్డారు. డిస్టిక్ కౌన్సిల్ లయన్ వినోద్ జాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ లయన్స్ క్లబ్ ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# చెంగిచెర్ల ఎంఎల్ఆర్ కాలనీ లడ్డూ రూ. 4.86 లక్షలు





**మేడిపల్లి, న్యూస్-9:** మేడిపల్లి మండలం.. చెంగిచెర్ల ఎంఎల్ఆర్ కాలనీ పరిధిలో వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో,కన్నుల పండుగగా ముగిశాయి. గణపతి లడ్డు వేలం పాటలో పాల్గొని పిల్లి అనూష శ్రీకాంత్ 4,86,000 కు లడ్డున కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కేతిరెడ్డి శశిధర్ రెడ్డి కన్వీనర్, దేవరాజ్, కో కన్వీనర్, విజయేందర్ రెడ్డి, అనంతరెడ్డి ట్రెజరర్, అలగింజీ కిషోర్ నాయుడు, బొబ్బల శ్రీనివాసరెడ్డి, మూల క్రాంతి రెడ్డి, దుర్గాప్రసాద్, యజ్ఞ దత్తు, నవీన్, రామ్ కుమార్, సతీష్ కుమార్, శివారెడ్డి, ఉపేందర్, విజయ్, రాజారెడ్డి, రాములు, రాజు యాదవ్, అమరేందర్ రెడ్డి, వివిధ కాలనీలా అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### - మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్, న్యూస్-9:** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మెదక్ జిల్లాలోని పాపన్నపేట మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరు గైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలో అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. . ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 9 నుంచి 'ఆలిండియా జైల్ డ్యూటీ మీట్'

### రాష్ట్ర జైళ్ల శాఖ డీజీ డాక్టర్ సౌమ్య మిశ్రా

హైదరాబాద్, న్యూస్-9: తెలంగాణ జైలు, నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో 7వ అఖిల భారత జైలు డ్యూటీ మీట్ - 2025 సెప్టెంబర్ 9 నుంచి 11 వరకు హైదరాబాద్లోని 'ఆర్బీవీఆర్ఆర్' తెలంగాణ పోలీస్ అకాడమీ జరగనుంది. దేశంలోని 21 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాల నుంచి వచ్చిన 1,300 మందికి పైగా జైలు సిబ్బంది ( ఇందులో 184 మంది మహిళలు) పాల్గొని 36 విభాగాల్లో తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. వీటిలో ప్రథమ చికిత్స, వెల్ఫేర్ పథకాలు, క్విజ్, కంప్యూటర్ నైపుణ్యం లాంటి వృత్తి సంబంధిత పోటీలు, అలాగే అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ, బాస్కెట్‌బాల్, కరాటే, క్రావ్ మాగా, సంగీతం, నృత్యం, చిత్రలేఖనం లాంటి క్రీడలు, సాంస్కృతిక పోటీలు ఉంటాయి.





### జమ్మిగడ్డ ఇండియన్
# పెట్రోల్ బంక్ లో మోసం..!
#### గత కొన్నిరోజులుగా రోజూ ఏదో ఒక ఆరోపణ
#### సంబంధిత అధికారులు దృష్టి పెట్టాలని వినియోగదారుల విన్నపం

**మేడ్చల్ మల్కాజ్‌గిరి, న్యూస్-9:** మేడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లాలోని జమ్మిగడ్డలోని ఇండియన్ పెట్రోల్ బంక్ లో తరుచూ ఏదో మోసం జరుగుతోందని ఆరోపణలు వస్తున్నాయి. గతంలో పెట్రోల్‌లో నీరు కలవడంతో స్థానిక ప్రజలు ప్రశ్నించడంతో ఇలాంటి సమస్య మళ్లీ పునరావృతం కాకుండా చూసుకుంటామనిబంక్ యాజమాన్యం చెప్పడంతో సద్దుమణిగినా.. మూడు రోజుల కిందట పెట్రోల్ బదులు డీజిల్ డబ్బాలో పోయడం సదరు కారు ఓనర్ డీజిల్ చూసుకోక కార్ లో పోయడం తో ఆరోజు గందరగోళ పరిస్థితి ఏర్పడింది. చివరకు విషయం జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ చేసేవరకు వెళ్లింది. ఆరోజు కూడా బంక్ సిబ్బంది కారును రిపేర్?చేయిస్తాం.. అని చెప్పారు. ఇది మరువకముందే నిన్న ఒక బైక్ లో సిబ్బంది పెట్రోల్ బదులు డీజిల్ పోయగా.. వెంటనే అలర్ట్? అయిన బైక్ యజమాని బంక్ ఎదురు ఉన్న మెకానిక్ వద్ద పెట్రోల్ ట్యాంక్ క్లీనింగ్ చేయించాడు. ఈ విధంగా నిత్యం ఏదో ఒక సమస్యలతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. బంక్ స్థలం కూడా పరిశీలిస్తే.. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉందా? లేక రూల్స్‌కు విరుద్ధంగా ఉందా? అనే అనుమానం కలుగుతోంది. బంక్ చుట్టు జనావాసులు, అపార్ట్మెంట్ ఉండటంతో ఇక్కడి నుంచి పెట్రోల్?బంక్?తొలగించాలని డిమాండ్స్?వినబడుతున్నాయి. సంబంధిత అధికారుల దృష్టి పెట్టాలని స్థానిక వినియోగదారుడు, సమాచారహక్కు సాధన సమితి కన్వీనర్? తాడూరి గగన్‌కుమార్‌డిమాండ్‌చేశారు.

# డ్రగ్స్ మాఫియాను అరికట్టాలి
#### సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి సత్యం



**చర్లపల్లి , న్యూస్-9:** డ్రగ్స్ మాఫియాను అరికట్టాలని, డ్రగ్స్ తయారీదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి.సత్యం డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా డ్రగ్స్ సరఫరా చేస్తున్న భారీ నెట్వర్క్ మూలాలు చర్లపల్లిలోని ఓ పరిశ్రమలో మెఫిడ్రిన్ మత్తు పదార్థం తయారు చేస్తున్న ఇద్దరిని మహారాష్ట్ర పోలీసులు అరెస్టు చేసి, పరిశ్రమలో 5.96 కిలోల మెఫిడ్రిన్, 35,500 లీటర్ల రసాయనాలు, 950 కిలోల ముడిసరుకు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన వెలుగులోకి రావడంతో ఆదివారం చర్లపల్లి పారిశ్రామిక వాడలోని ఆ పరిశ్రమ ముందు సీపీఎం మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పి. సత్యం మాట్లాడుతూ.. మహారాష్ట్ర పోలీసులు అరెస్టు చేసిన ఒక యువతి ద్వారా చర్లపల్లి పారిశ్రామిక వాడలో డ్రగ్స్ ఉత్పత్తి జరుగుతుందని తెలియడం తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యే విషయం అన్నారు. పరిశ్రమల అధికారుల తనిఖీలు లేకపోవడం వల్ల పారిశ్రామలలో ఇలాంటి ప్రమాదకర డ్రగ్స్ ఉత్పత్తి జరుగుతుందని ఆయన విమర్శించారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కోమటి రవి మాట్లాడుతూ.. డ్రగ్స్ వ్యతిరేకంగా ప్రభుత్వం గంభీరంగా వ్యవహరించాలి. యువత భవిష్యత్‌ను నాశనం చేస్తున్న ఈ మాఫియాను కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శ్రీనివాసులు, జిల్లా కమిటీ సభ్యులు గుంటి లక్ష్మణ్, సీనియర్ నాయకులు సిహెచ్ వరప్రసాద్, జగ్గరాజు, జి.వెంకటేశ్వరరావు, ఎం.శ్రీనివాసరావు, గణేష్, శరత్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికత తో విద్యను అందించాలి
#### బ్రహ్మకుమారి
#### జాతీయ వీఆర్వో సరళ బెహన్

**భెల్, న్యూస్-9:** విద్యార్థులకు ఆధ్యాత్మికతతో నాణ్యమైన విద్యను అందించి, సమాజానికి మంచి పౌరులను ఉన్నతంగా తీర్చిదిద్దాలని బ్రహ్మ కుమారీస్? జాతీయ వీఆర్వో సరళ దేహం పిలుపునిచ్చారు. ఆదివారం బీహెచ్ఈఎల్ బ్రహ్మకుమారి ప్రాంగణంలో వివిధ పాఠశాలలకు చెందిన టీచర్లకు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులను గౌరవించుకోవడం అందరి బాధ్యతగా కొనియాడారు. అనంతరం బ్రహ్మ భోజనం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారిస్ బీహెచ్ఈఎల్ శాఖ నిర్వాహకురాలు నిర్మల బెహన్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు.



### యువత డ్రగ్స్‌బారిన
# పడకుండా కాపాడాలి



**మేడ్చల్ మల్కాజ్‌గిరి, న్యూస్-9:** రాష్ట్ర ప్రభుత్వం అధికార మత్తును వీడితేనే రాష్ట్రంలో యువత మత్తు పదార్థాల బారిన పడకుండా ఉంటారని బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ ఇన్?చార్జి ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో హితవు పలి కారు. శనివారం ముంబై నిఘా పోలీసుల ఆధ్వర్యం లో మేడ్చల్ జిల్లా చర్లపల్లిలో నిర్వహించిన సోదాల్లో దాదాపు 12 వేల కోట్ల రూపాయల డ్రగ్స్ పట్టుబడడం పూర్తిగా నిఘా వర్గాల వైఫల్యం అని, ముఖ్యంగా మేడ్చల్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున విస్తరించి ఉన్న ఉన్నత విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులు , ఉద్యోగాలు చేసే యువత వీటి బారిన పడి తమ జీవితాలను నాశనం చేసుకునే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికార మత్తును వీడి యువతను మత్తుకు దూరంగా ఉండే చర్యలు చేపట్టాలని కోరారు.

# శరవేగంగా పాతబస్తీ మెట్రో విస్తరణ పనులు

#### కీలక దశ 'రైట్ అఫ్ వే' స్టేజికి కారిడార్
#### ఇప్పటీ వరకు రూ. 433 కోట్ల
#### నష్టపరిహారం చెల్లింపు
#### హైదరాబాద్?మెట్రో ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి

**సిటీ బ్యూరో, న్యూస్-9:** హైదరాబాద్ మెట్రో రైల్ పాతనగరం కారిడార్ నిర్మాణ పనులు ప్రారంభించడానికి అవసరమైన 'రైట్ అఫ్ వే' లభించే కీలక దశకు చేరుకున్నాయని హైదరాబాద్ మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మొత్తం ఏడున్నర కిలోమీటర్ల ఈ కారిడార్ లో ప్రభావిత ఆస్తుల స్వాధీనం, వాటి కూల్చివేతలు రోడ్డు విస్తరణ పనులు రైట్ ఆఫ్ వే కు సరిపడేదశకు వచ్చాయని ఆయన ప్రకటనలో తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు విస్తరణ పనులు శరవేగంగా చేస్తున్నామని, వీలైనంత త్వరగా పాత నగరం ప్రజల చిరకాల స్వప్నమైన మెట్రో రైల్ పట్టాలెక్కించడానికి శాయశక్తులా కృషి చేస్తున్నామని ఆయన చెప్పారు. మొదట్లో ప్రభావిత ఆస్తుల సంఖ్య 1100 గా అంచనా వేసినప్పటికీ, వినూత్న ఇంజినీరింగ్ పరిష్కారాలను అమలు చేయడం వల్ల వాటి సంఖ్య ఇప్పుడు 886 కి వచ్చిందని ఆయన వెల్లడించారు. ఇప్పటికే దాదాపు 550 పైగా ఆస్తుల కూల్చివేతలు పూర్తవుతున్నాయని, మిగతా ఆస్తులను కూడా విస్తరణకు అనువుగా కూల్చివేసే పనులు జరుగుతున్నట్టు ఎన్వీఎస్?రెడ్డి తెలిపారు. ప్రభావిత ఆస్తులకు సంబంధించిన యజమానులకు ఇప్పటి వరకు రూ. 433 కోట్ల నష్టపరిహారం చెల్లించినట్టు చెప్పారు. మెట్రో స్తంభాలు, స్టేషన్ల నిర్మాణానికి సంబంధించిన సన్నాహక పనులు ముమ్మరంగా జరుగుతున్నట్టు ఆయన వెల్లడించారు.





**డీజీపీఎస్ సర్వే..**

అలైన్మెంట్ వెంబడి ఉన్న సున్నితమైన కట్టడాల పరిరక్షణ లాంటి నాలుగు అంశాలపై ఇప్పుడు దృష్టి పెట్టామని, వీటన్నిటితో ప్రాజెక్టు నిర్మాణం సజావుగా జరిగేలా కృషి చేస్తున్నామని మెట్రో ఎండీ స్పష్టం చేశారు. సాంప్రదాయ సర్వేకు భిన్నంగా ఖచ్చితత్వం ఇంకా పెంచేలా 'డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్' (డీజీపీఎస్) సర్వే విధానాన్ని ఉపయోగిస్తున్నట్టు ఎండీ తెలిపారు. ఇది అధునాతన సర్వే వ్యవస్థ. వేగవంతమైన బహుముఖ కోణంలో డిజిటల్ రూపంలో ఫలితాలను చూపెడుతుందని అయన అన్నారు. డీజీపీఎస్ నుంచి పొందిన డేటాను పాత నగరంలో గతంలో చేసిన డ్రోన్ సర్వే నుండి పొందిన డేటాతో అనుసంధానించడం జరిగిందని, ఈ కసరత్తు వల్ల ప్రాజెక్ట్ అమలు మరింత వేగవంతం అవుతుందని మెట్రో ఎండీ తెలిపారు. మొత్తం 7.5 కిలోమీటర్ల విస్తీర్ణాన్ని కొన్ని భాగాలుగా విభజించి అవసరమైన ప్రదేశాలలో కంట్రోల్ పాయింట్లను ఏర్పాటు చేయడం జరిగిందని మెట్రో ఎండీ అన్నారు. హై-ప్రెసిషన్ గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్స్ (జీఎన్ఎస్ఎస్?) రిసీవర్‌లను, నిర్దేశిత ప్రదేశాలను ఖచ్చితంగా నిర్ణయించడానికి ఉపయోగిస్తున్నామని తెలిపారు. ఉపగ్రహాల నెట్ వర్క్ ద్వారా పొందిన సిగ్నళ్ల ఆధారంగా ఈ స్థానాలను ఖచ్చితంగా గుర్తిస్తామని, ఇవి మెట్రో పనుల సర్వే, మ్యాపింగ్ లో కీలకమైనవి అవుతాయని ఆయన చెప్పారు. ఇక మెట్రో పిల్లర్లను ఏర్పాటు చేసే ప్రదేశాల వద్ద భూగర్భంలో వచ్చే అడ్డంకులను అంచనా వేసి వాటిని వేరే చోటకు మళ్లించడం మెట్రో ప్రాజెక్ట్ లో చాలా కీలకమైన పని అని ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. మెట్రో పనులను సజావుగా చేపట్టడానికి నిర్దేశిత నిడివిలో 100 మీటర్లకు ఒకటి చొప్పున మైలు రాళ్ళను ఏర్పాటు చేస్తున్నామని ఎండీ వివరించారు. మెట్రో పనులు ఎటువంటి ఒడిదొడుకులు లేకుండా నిరంతరాయంగా జరిగేందుకు ముందస్తు సాంకేతికపరమైన అన్ని చర్యలను చేపట్టామని ఈ కీలక దశ దాటిన వెంటనే మెట్రో రైల్ నిర్మాణాలు ప్రారంభం అవుతాయని ఆయన వెల్లడించారు.

# బుల్లెట్ బైక్ పై
# అడిషనల్ డీసీపీ, ఏసీపీ గస్తీ



#### నిమజ్జనం
#### పర్యవేక్షించిన మజీద్,
#### సీహెచ్.చంద్రశేఖర్

**చాంద్రాయణగుట్ట, న్యూస్ 9 :** వినాయక నిమర్జనం సందర్భంగా బుల్లెట్ బైక్ పై బందోబస్త్ ను పర్యవేక్షణ చేస్తూ అడిషనల్ డీసీపీ మజీద్, ఏసీపీ సీహెచ్.చంద్రశేఖర్ బస్తీలు, గల్లీలో, కాలనీలు, అంతట గణేష్ విగ్రహాలు త్వరగా బయలు దేరే విధంగా పెట్రోలింగ్ నిర్వహించడం స్థానికులలో ఎంతో ఉత్సవ స్ఫూర్తి నెలకొంది అన్నారు. ఈ ఇద్దరు అధికారుల పర్యవేక్షణ చూస్తున్నవారంతా..

## వాసవి కాలనీ గణేశుడి లడ్డూ ఏ రూ. 5. 22 లక్షలు
#### దక్కించుకున్న రాజేంద్రప్రసాద్ కళ్యాణి దంపతులు

**ఆర్కే పురం, న్యూస్-9:** మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే పురం డివిజన్ పరిధిలోని వాసవి కాలనీ నివాసుల సంక్షేమ సంఘము అధ్యక్షుడు గౌరీశెట్టి చంద్రశేఖర్ గుప్తా ఆధ్వర్యంలో మహా గణపతి 38వ నవరాత్రి మహోత్సవాల లో భాగంగా పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. గణేష్ ని లడ్డూ వేలం పాటలో వాసవి కాలనీకి చెందిన రాజేంద్రప్రసాద్, కళ్యాణి దంపతులు రూ. 5,22,000 లకు లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా నిమజ్జన కమిటీ చైర్మన్ చిలుక ఉపేందర్ రెడ్డి ఆ దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఎంతో ఘనంగా వైభవంగా నిర్వహించామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వాసవి కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి అయిత అంజయ్య, అష్టలక్ష్మీ దేవాలయ అక్షయ ట్రస్ట్ సెక్రటరీ మాద్యం సుధాకర్ గుప్తా, బంధం దామోదర్ గుప్తా, ఉత్సవ కమిటీ కన్వీనర్ బచ్చు ప్రభాకర్, కో- కన్వీనర్ వెంపటి కృష్ణమోహన్, గౌరిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## రేణుక కుటుంబానికి
## రూ.50 లక్షలు పరిహారం ఇవ్వాలి



**సిటీ బ్యూరో, న్యూస్-9:** జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికురాలు రేణుక (50) ఆదివారం ఉదయం బషీరాబగ్ లిబర్టీ మార్గంలో విధులు నిర్వహిస్తుండగా.. రోడ్డు దాటే క్రమంలో ప్రమాదశాత్తు వాహనం టస్కర్ ఢీకొట్టడంతో మృతిచెందింది. ప్రభుత్వం రేణుక కుటుంబానికి రూ. 50 లక్షలు నష్ట పరిహారం చెల్లించి ఆమె కుటుంబంలో అరు లైన వారికీ ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలనీ లోక్ జనశక్తి పార్టీ (రాంవిలాస్)లేబర్ సెల్ జనశక్తి మజ్దూర్ సభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి. సురేందిర్ డిమాండ్ చేశారు.